# రిక్షావాలా

రచన :
"పుష్యమి"

సాయంసమయం!—అయిదుసార్లు బాధతో, బరువుగా నిట్టూర్చింది గోడ గడియారం. దివ్య గోదావరి నదీజలాలనుంచి మందగమనంతో వచ్చే పిల్లవాయువులు అలసిన శరీరానికి తగలగానే 'హాయి' అనిపిస్తోంది!

టెలిగ్రాం అందుకుంటూనే ఆశ్చర్యపోయింది కమల!—'ఎక్కడనుంచి?'...విప్పిచూచేదాకా ఆతృతే! ...తీరా చూచాక చలనరహితయై, చతికిలబడిపోయింది!

సంచిలో బట్టలు సర్దుకుని, ప్రిన్సిపాల్ దగ్గిర సెలవు తీసుకుని, హడావిడిగా స్టేషన్ చేరుకుంది!—తనకోసమా అన్నట్లు, 6 గంటలు లేటుతో, అప్పుడేవచ్చి ఆగింది రైలు! బండి లేటు ఎక్కువయేకొద్దీ, జనం రద్దీ పెరుగుతూనే వుంటుంది. తోసుకుని ఎక్కగల బలం లేక, పక్క పెట్టి ఖాళీగా వుంటే అదెక్కి కూచుంది!—T. C. వచ్చి అది ఫస్టుక్లాస్ అని చెపితేకాని ఆమెకు తెలియనేలేదు. ప్రక్క స్టేషనులో పెట్టి మారింది.

ఆమె బుర్ర ఆలోచనలతో నిండిపోయింది!—ఆలోచనలన్నీ ఆ టెలిగ్రాంలోని విషయాన్ని గురించే!

'అమ్మకు మళ్ళా జబ్బుచేసింది!...అమ్మ జబ్బుకు కారణం ఆమెలో గూడు కట్టుకునివున్న ఆవేదనే!... ఏవిటో ఆ ఆవేదన?...శారీరిక బాధకంటె, మానశిక వ్యథ వ్యక్తిని ఎక్కువ లొంగదీస్తుంది!...ఎన్నిసార్లడిగినా, ఆమె మనసును బాధపెట్టే విషయమేదో చెప్పదు కదా!...'

ఆలోచించగా, ఆలోచించగా ఆమెకొక విషయం స్ఫురించింది!...అదే ఆమె వ్యథకు కారణం అయివుంటుందని నిర్ణయించుకుంది!

'వెళ్ళిన వెంటనే వివరంగా అడుగుతాను. నాన్న కోసం గట్టిగా గాలిస్తాను!—నాన్నవస్తే, అమ్మకు వ్యాధి నయమైనట్టే!—' తల్లిని విడచి ఎక్కడకో పోయిన తండ్రిమీద కోపం వచ్చింది కమలకి!

'అయినా; ఈ మగజాతికి దయా, దాక్షిణ్యాలు అనేవి దేవుడు, ప్రసాదించివుంటే అమ్మలాటి ఆడవాళ్లు యిలా అవస్థలపాలు కాకపోదురు!...పతియే భగవంతుని ప్రతిరూపమని శాశించిన భగవంతుడు, తానే వారిని కలిపి; తిరిగి తానే వారికి ఎడబాటు కలుగజేయడంలో తను అనుభవించే ఆనందం ఏవిటో?...క్రూరంగా అమ్మను వదిలిపోయిన నాన్నకు, అసలు హృదయంలేదా? ...హృదయంలేని మనిషి వుండడుకదా?—అది పాషాణ సమానమయివుంటుంది!......'

ఆమె ఆలోచనలు అంతము తేలేదు; రైలు గమ్యాన్ని చేర్చింది! 'కుయ్!' మంటూ అరుస్తూ, ప్రయాణ బడలికతోవున్న తన దీర్ఘ కాయాన్ని ప్లాట్‌ఫారంమీద నిలబెట్టింది, బరువుగా నిట్టూరుస్తూ!...

అంతకుముందెప్పుడూ ఆమె బెజవాడ రాలేదు. అదే మొదటిసారి!—రిక్షా మాట్లాడుకుని, ఆసుపత్రి అడ్రస్ వాడికిచ్చి చెప్పి, దాంట్లో కూలబడింది!

అర్థరాత్రి దాటింది!—రోడ్లన్నీ నిర్మానుష్యంగా, బిక్కుబిక్కుమంటున్నాయి! వెన్నెలరాత్రి అవడం మూలంగాలావుంది, ఎలక్ట్రిక్ లైట్లు ఆర్పేశారు!—

అరగంట సుమారు గడిచినా రిక్షా యింకా తొక్కుతూనే వున్నాడు!—తనలోతనే ఏదో గొణుక్కుంటూ, నవ్వుకుంటున్నాడు.

'ఇంకా ఆసుపత్రి రాదేమా!—'అని ఆరాటపడుతోంది కమల!...చుట్టూ చూచిందోసారి! కీచురాళ్ళ ధ్వనీ; ప్రతిధ్వనులు తప్ప, అంతా నిశ్శబ్ద ఆవరించుకుంది!—ఆమెకేదో భయం వేసింది!

'ఈ అర్థరాత్రివేళ!...నిర్మానుష్య ప్రదేశంలో!... తను!...వంటరిగా!...అమ్మో ఈ ప్రయాణం ఎంత ప్రమాదం!...' ఆమె కళ్ళు ఒక్కసారి ఝల్లుమంది!

'ఆసుపత్రి యింకా ఎంత దూరం?' అడిగింది వుండబట్టలేక!

'అచ్చే!—వచ్చేశాం.!' రిక్షా తొక్కుతూనే సమాధానం యిచ్చాడు రిక్షావాలా!—నెమ్మదిగా సంభాషణ ప్రారంభించాడు!—

'ఏఊరమ్మా నీది?'

'రాజమండ్రి!'

*AGENTS WANTED!*

**TO CANVASS OUR 1962 PHOTO OFFSET CALENDERS WITH ARTISTIC DESIGNS TO SUIT ALL TRADES.**

*PLEASE APPLY TO:*

**SRI AMBAL OFFSET PRINTERS.**

**(COMMERCIAL ART DESIGNERS & CALANDER SUPPLIERS)**

Post Box No. 85 SIVAKASI
Phone: 188. : : Grams: "FINEPRINT"

**(Correspondence In English)**

'ఆసుపత్రిలో చుట్టాలున్నారా?'

'అవును.'–

'ఒంటరిగానే బయల్దేరారేం?'

'సాయానికెవరూ లేక!—'

'మీకింకా పెళ్ళి అవలేదా?'—

సభ్యతలేని అతని ప్రశ్న ఆమెను భయంలో ముంచేసింది! ఆ ప్రశ్న వచ్చిన ఆమెను మరింత భయంలో ముంచేసింది!...ఆ ప్రశ్న వచ్చిన అతని కంఠం నుంచి ఏదో భయంకరంగా ధ్వనించింది!

ఆమె గొణికింది—'లే—దు...!' కంఠం వణికింది!

పట్టణాలలో రిక్షావాలాలు చేసే అఘాయిత్యాలు పేపర్లలో పడుతూనే వుంటాయి! తానే ప్రస్తుతం ఆ దుస్థితిలో...

ఆమె శరీరం నిలువునా కంపించింది!

ఈ లోపులో రిక్షా అప్పుడే మెయిన్ రోడ్ దాటింది! ఆ ప్రదేశంలో పగలుకూడా జనసంచారం అంతగా వుండదు!...చుట్టూ, కమ్ముకుని వున్న చెట్లూ వెన్నెల వెలుతురు రోడ్డుమీద పడకుండా చేశాయి! ఆ ప్రదేశం అంతా, ఎటు చూచినా కటిక చీకటే!...రిక్షావాలా కూడా మసకగా కనపడుతున్నాడు! యింకా రిక్షా సాగుతూనే వుంది!

'ఎక్కడికి యిలా తీసుకెడుతున్నావ్?' అడిగింది కోపంగా!

'అనువైన చోటికే!' అర్థంలేని అతని జవాబు, ఆమె ఆందోళనను అధికం చేసింది! వెకిలిగా నవ్వసాగాడు రిక్షావాలా!

'ఆసుపత్రికి పోనియ్!' ఆజ్ఞాపించినట్లు అరిచింది! ఆమె శాసనాలను వీసమంతయినా పాటించేవాడిలా కనిపడలేదతడు? అలాగే, వెకిలిగా నవ్వుతూ రిక్షా ఆపడం మొదలుపెట్టాడు!

'ఇక్కడ ఆపుతావెందుకూ?' అమాయకంగా ఆమె వేసిన ఆ ప్రశ్నకు ఒక్కసారి పెద్దగా, వికటంగా నవ్వాడు రిక్షావాలా!...ఒక్కొక్క అడుగే వేస్తూ, నెమ్మదిగా దగ్గరికి రాసాగాడు! ఒక్కదూకు రిక్షా రెండవవైపుకు దూకింది కమల! పరుగెత్తుదామనుకుంది! ఒక్క అంగలో వచ్చి ఆమె చెయ్యి పట్టుకున్నాడు రిక్షావాలా!

'పారిపోదామనా? అసాధ్యం పిల్లా. ఈ సుబ్బిగాడి వలలో చిక్కిన కలికి కలలోనైనా తప్పించుకోలేదు తెలుసా?...యిక్కడెవరూ లేరుగా! భయమెందుకూ? ఆ చంద్రుడే చెట్లచాటుకుపోయినా, నీ ముఖంలోని కాంతి ఈ ప్రదేశాన్ని వెన్నెల చేసింది!...రా!...' మైకంలో మాట్లాడుతున్నవాడు, మత్యుదేవతలా కనిపించాడా సమయంలో ఆమెకు! అతని చేతుల్లోంచి బయటపడదామని పెనుగులాడసాగింది.

చంద్రుడు కూడా మబ్బుల్లోకి పోయాడు! కన్ను పొడుచుకున్నా కనపడని కారుచీకటి!...రగులుతున్న అగ్ని పర్వతంలావుందామె స్థితి!...

'తుచ్ఛుడా! అబల అర్ధరాత్రివేళ ఒంటరిగా ప్రయాణం చేస్తూంటే యింతలోకువా?...తుంటరీ! నా నా ప్రాణాన్నైనా నీకు బలిచేస్తానుకాని, మానాన్ని మట్టిపాలుచేసి, స్త్రీజాతికి మచ్చ కలుగజెయ్యను!... మానవ జన్మమా నువ్వు ఎత్తినదీ? పశువులా ప్రవర్తిస్తావా? నీకూ భార్యా బిడ్డలు లేరూ? నీ కూతురుకే యిలా ఎవరేనా అన్యాయం తలపెడితే, సహించగలవా నువ్వు?...విడిచిపెట్టు నన్ను!...విడిచిపెట్టు!...' ఆవేశంగా అరిచింది! జాలిగా అరిచింది!

'దుర్మార్గుని దుశ్చర్య' నే కనిపెడుతూనే వున్నా' నంటూ, చంద్రుడు మబ్బులచాటునుంచి తొలిగి, చెట్ల మధ్యనుంచి ఆ ప్రదేశాన్ని తన పండు వెన్నెలతో పట్టపగలు చేసాడు! - అడుగు ముందుకు వెయ్యక ఆగిపోయాడు రిక్షావాలా!

ఆమెలోని ఏదో అపారమైన శక్తి అతని అడుగు ముందుకు పడనీయలేదు!!

ఆమె కళ్ళనుంచి ఏకధారగా కారుతున్న కన్నీరు అతని జీవిత మార్గాన్నే పవిత్రం చేసింది!!

ఆమె నిట్టూర్పులు అతని హృదయానికి కదిల్చివేశాయ్!!!

ఆమె అసహాయ దృక్కులు అతనికొక వెలుగు బాటను చూపించాయ్!!!

అసహాయస్వరంలో ఆమె అన్నమాటలు తిరిగి అతని చెవుల్లో ప్రతిధ్వనించాయి!

'నీకు భార్యా బిడ్డలు లేరూ?—'

అతనిలో తిరుబాటు బయలుదేరింది! అతడు ఏనాడో మరచిపోయిన దృశ్యం ఒకటి అతని కళ్ళముందు కదలాడసాగింది!...

పశ్చాత్తాప స్వరంలో అన్నాడు. 'అమ్మా! ఈ పశుతుల్యుణ్ణి తిరిగి మానవుడుగా చేశావు! ఎన్నో అక్రమ కృత్యాలకు పాల్పడిన ఈ పాపికి పావనమైన బోధ చేశావ్! మరుగైన నాలోని మానవత్వాన్ని మేల్కొలిపావ్! ఆరిన జోతిని తిరిగి ప్రకాశింపజేశావ్! చీకటి మార్గంలో నడిచే నన్ను వెలుగు బాటలోకి తోశావ్!...నా ఈ అక్రమ ప్రవర్తనకు పరిహారం దేవుడు వెంటనే కలుగజేసినా బాగుండును!...అమ్మా! నన్ను క్షమించవమ్మా! తిరిగి ఎన్నడూ యీలాంటి తుచ్ఛవాంఛలకు లోనుకానమ్మా!...నడమ్మా!...నడు! ...యిప్పటికే నీ కాలాన్ని చాలా వృథాచేశాను! ఆసుపత్రి దగ్గర దింపుతా! రిక్షా ఎక్కమ్మా!'

చెమ్మగిల్లిన కళ్ళను తుడుచుకొని, రిక్షా వెనక్కి తిప్పాడు రిక్షావాలా! - అతని ఆకస్మిక పరివర్తనకు ఆమె ఆశ్చర్యపోయింది.


అక్రమ ప్రవాహంలో పడి, కొట్టుకుపోయే ఒక అమాయిక హృదయం తనవల్ల పరివర్తన చెంది పవిత్ర మార్గం అనుసరిస్తుందనే సంతోషం, సంతృప్తితో రిక్షా ఎక్కింది కమలా!

రిక్షా గబగబా తొక్కాడు! - అతని ఆవేదన అంకురించి వేధించసాగింది!

'అమ్మా!...' పిల్చాడు!

'ఏం? బాబూ!'

'పశువుగా ప్రవర్తించిన ఈ దీనుని వేదన తీరేమార్గం కనబడడం లేదు తల్లీ! నా విషాదగాథనూ, నే చేసిన పాపవృత్తాలనూ చెప్పుకుంటేనేగాని నాకు శాంతిలేదు! ...వింటావా తల్లీ?...'



వినాలనే కుతూహలంతో అతని కోర్కెను మన్నించింది కమల!

అతను చెప్పను మొదలెట్టాడు!

అతని గాథ పూర్తయేసరికి రిక్షా ఒక భవనముందుకొచ్చి ఆగింది! – అదే ఆసుపత్రి!

అమ్మను చూడాలనే ఆతృతతో ఆమె ఒక్క పరుగు తీసింది లోపలికి! – మంచంమీద నీరసంగా మూలుగుతోంది ఆమె తల్లి రామలక్ష్మి!

'అమ్మా!' అంటూ, ఆమె వక్షానికి తల అన్పించింది కమల!–అప్యాయంగా ఆమె తల నిమిరింది రామలక్ష్మి!

?అమ్మా! నీ వంట్లో బాధేవిటో చెప్పమ్మా!' అడిగింది కమల।

'ఏమీ లేదమ్మా! మామూలు మనోవ్యాధే!'

'లేదమ్మా! నువ్వేదో చాలా గాథ నీలో దాచుకున్నావు! అది తలుచుకుని యిలా కుమిలిపోతుంటావ్! నేన్నెన్నిసార్లిలా విషయం అడుగుతే వప్పచెప్పడానికి నిరాకరించలేదు! ఈరోజు ఊరుకోనమ్మా: నాన్నను గురించి పూర్తిగా చెప్పితీరాలి! అమ్మా! ఎక్కడికెళ్లాడు నాన్న? ఎందుకు వెళ్ళాడు? ఆయనెక్కడన్నా వెతికి తీసుకొస్తా చెప్పమ్మా.' నిలదీసి అడిగింది కమల!

అ మాటలు వినగానే రామలక్ష్మి దుఃఖం పెల్లుబికి వచ్చింది!–గద్గదికంగానే చెప్పింది!

'కమలా! నువ్వెన్నోసార్లడిగావు! నేను చెప్పలేదు! కారణం ఏమీ లేదు! ఆ గతచరిత్ర జ్ఞాపకంచేసి నీ లేత హృదయాన్ని గాయపర్చడం యిష్టలేకే! ఇపుడు చెపుతా విను!–

నీ తండ్రిపేరు సుబ్బారావు!–అతడిని పెళ్ళిచేసుకున్ననాడే సుఖాలకు స్వస్తి చెప్పాను! దుఃఖాన్ని దిగమింగుతూ వచ్చాను! – ఒక త్రాగుబోతూ, వ్యభిచారి భార్యగా వ్యవహరించడంలోగల కష్టాలన్నీ అనుభవించాను.

ఎంత క్రూరంగా అతడు ప్రవర్తించినా అతనే దైవంగా భావించి, పూజిస్తూండేదాన్ని!

అప్పటికి నీకు ఏ ఎనిమి ఏడో అయివుంటుంది!–

ఒకనాడు! ఆనాటికి నాలుగురోజులైంది మీనాన్న యింటికి వచ్చి! అలవాటుపడ్డ నాకేం ఆశ్చర్యం కలగలా. నాలుగురోజుల తర్వాత ఊళ్ళో పెద్ద కలకలం బయల్దే

మన్యవిప్లవ మహావీరుడు

**అల్లూరి సీతారామరాజు చరిత్ర**

(ప్రభుత్వ ప్రచురణ)

(రచయిత: యర్రమిల్లి సరసింహారావు)

వెల: రూ: 2–75. న. పై.

* * *

**ఇంకా లభించే యితర గ్రంథాలు.**

| | రూ. న.పై. |
|---|---|
| (తెలుగు) | |
| ప్రగతి గీతాలు. | 0–25 |
| ఆంధ్రప్రదేశ్‌లో మత్స్యపరిశ్రమ. | 0–12 |
| దక్షిణాపథంలో ధాన్యాగారం. ఆంధ్రప్రదేశ్ | 0–12 |
| (ఆంగ్లంలో) | |
| అరకులోయ. | 0–60 |
| ఆంధ్రప్రదేశ్‌లో దర్శనీయస్థలాలు. | 0–25 |
| హైదరాబాద్ నగరం–పరిసరాలు:– గైడ్. | 0–50 |
| ఆంధ్రప్రదేశ్ జిల్లాలు. | 0–25 |
| ఆంధ్రప్రదేశ్ విశేషాలు. | 0–25 |

సమాచార పౌర సంబంధాల శాఖ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

హైదరాబాద్.

రింది! - విషయం నాదాగావచ్చింది! - మీ నాన్న ఊరిలో ఎవరో ఒక సంసారస్త్రీని తీసుకుని ఎక్కడికో పోయారుట! తుచ్ఛమైన ఐహికవాంఛలు, మానవు డెంతపని చెయ్యడానికేనా కారణాలవుతాయని నా కర్థమైంది! చాలాకాలం అతనికోసం ఎదురుచూచా! - జాడలేదు!

నా జీవితంతోపాటు, నీ జీవితం కూడా ఎందుకు నాశనం చెయ్యాలని, నిన్ను రాజమండ్రి సదనంలో చేర్చా! పన్నెండు సంవత్సరాలు లీలగా గడిచి పోయాయి! మీనాన్న జాడలేదు! ఎక్కడున్నారో! ఏం చేస్తున్నారో!' ఆత్మ విషాదగాథ అశ్రు ధారలతో ముగిచింది రామలక్ష్మి!

గాథ అంతా పూర్తిగావిన్నాక, దిగ్గునలేచింది కమల! ఆమె ముఖంమీద ఆనందం తాండవమాడింది! రిక్షా వాలా చెప్పిన, అతని ఆత్మవిషాదగాథ చెవులలో ప్రతి ధ్వనించింది. అతడు పరివర్తనచెందిన ఘట్టం తిరిగి కళ్ళ ముందు నిలిచింది!

'అమ్మా! మనం చాలా అదృష్టవంతులం! నాన్న ఈ ఊళ్ళోనే వున్నాడమ్మా! వెనుకటివ్యక్తి కాదు నాన్నా! పూర్తిపరివర్తిత, పవిత్రమూర్తి! వుండమ్మా! యిప్పుడే తీసుకవస్తా!' అంటూ, రామలక్ష్మి ఏదో అనబోతున్నా వినక, గబగబా బయటికి పరుగెత్తింది కమల!

'రా చుట్టుపక్కలే ఎక్కడో వుండి వుంటాడు! త్వరగా పట్టుకోవాలి!' తొందరగా అడుగులేస్తూ, గేటు సమీపించింది!

గేటుదాటి వస్తూన్నమనుషులు ఆమెకు ఎదురయ్యారు! ఎవరో ఓ వ్యక్తిని చేతులమీద తీసుకొస్తున్నారు లోపలకి! - ఆగి, అడిగింది కమల! 'ఏమిటది బాబూ!'-అని!

'ఎవడో రిక్షావాడు! - నిద్దరమత్తులో ఓ లారీని గుద్దాడు' - అంటూనే ఆ జనంలోపలికి వెళ్ళిపోయారు!

కమల నిశ్చేష్టురాలై అలానే నిలబడిపోయింది!

'రి...క్షా...వా...లా...!' ఆ మాటలు అప్రయత్నంగా వచ్చాయి! - అంతే, ఆ వెళ్లేజనం వెనకే ఆసుపత్రిలోకి పరుగెత్తింది!

గాయాలు బాగా తగలడం మూలాన బాధగా మూలుగుతున్నాడు సుబ్బయ్య! - లోపలికొచ్చి, అతన్ని చూస్తూనే, అతన్ని కౌగలించుకుని 'నాన్నా' అంటూ ఏకధారగా ఏడ్చింది,

''రిక్షావాలా కళ్లనిండా నీళ్ళు నిండాయి!''

'అవునమ్మా! ఈ అభాగ్యుడే నీ తండ్రి! నేనంతా అర్థం చేసుకున్నానమ్మా! అమ్మా! కన్నకూతురువైన నీకే అన్యాయం తలపెట్టాను. '

నువ్వు కంగారులో చేతి సంచీ రిక్షాలోనే వదిలి, లోపలికి పరుగెత్తావ్! అది యిద్దామని లోపలికివచ్చాను! అక్కడ మీ అమ్మను చూచాను! ఆమె కంఠం ఆనమాలు కట్టాను! అమాంతం ఆమె కాళ్ళమీద పడదామనుకున్నాను! కాని, ఆ పవిత్రమూర్తికి నా ఈపాపిష్టి రూపం చూపి, అపవిత్రంచేయ మనసంగీకరించలేదు! వెంటనే వెనక్కొచ్చి, రిక్షా తోశ్కాను!...కళ్లు తిర




గమనింపుడు ! గమనింపుడు !!

మీ మేలుకొరకు గమనింపుడు !!!

మీకు ఆకలి లేకున్నను, జీర్ణశక్తి లేకున్నను, ఎముకలు మాత్రము తెలియుచుండునట్లు శరీరము కృషించియుండినను, కన్నులు గుంటలు పడినను, జ్ఞాపకశక్తి కొంచమైనను లేకుండినను, మలబద్ధముచేత బాధపడు చుండినను ధైర్యము, చురుకుదనము లేకుండినను, శుక్లము బొత్తిగా లేకుండినను, మేహరోగంచేత పీడింపబడి యుండినను మాయొక్క ''ఆనంద కుసుమాకర లేహ్యా''మును తెప్పించి పుచ్చుకొందురేని 6 వారములలోగా ఎటువంటి మహా వ్యాధులనుండి తప్పించుకొని సౌఖ్యము పొందగలరు.

డబ్బి 1-కి రూ. 3-00.

మలయాళ మెడికల్ హాల్, (రిజిష్టర్డు) పి.బి. నెం. 27-189, వక్కీల్ కొత్త వీధి, మధుర

*

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి డాగ్ హామ్మర్ షెల్డ్ మరణానికి యావన్మంది ఆశ్చర్యవంతులై విషణ్ణహృదయు లయారు. ఆయన పరమ శాంతికాముకుడు. దానికోసం ఆయన శ్రమదమాదులకు లెక్కచేయక, ప్రమాదకర పరిస్థితులలో సయితం ధైర్య సాహసాలు చూపి, సమితిని శక్తిమంతం చేయడానికి సమస్త భాద్యతను స్వీకరించారు. ప్రపంచమంతటా తమ జీవితాలను అభివృద్ధి చేసుకోవాలని ఆశించిన కోట్లాది ప్రజలకు సమితిని ఇతోధిక వరప్రసాదంగా చేయడానికి ఆయన ప్రయత్నించారు.

కటాంగాలో యుద్ధవిరమణ కోసం ఆయన ప్రయత్నిస్తూ మరణించడం దారుణంగానూ, చిత్రంగానూ ఉంది.

*



గడం మొదలెట్టింది!...ఒక్కసారి ప్రపంచం అంతా చీకటైపోయింది!...అంతే! నా రిక్షాను ఓలారీవచ్చి ఢీకొంది!...పాపిష్టి జన్మ! ఇంకా ఎందుకు తల్లి!... అమ్మా! కమలా!...మీ...అమ్మను ... చూడాలని ... వద్దులే అమ్మా!...వద్దు!...'

కమల తటాలునలేచి, 'నాన్నా! అమ్మ నిన్ను చూడాలనే ఆరాటపడుతోంది! తీసుకొస్తా మరు క్షణంలో రామ లక్ష్మిని తీసుకొచ్చింది!

అతని పాదాల్ని అంటుకుపోయింది రామలక్ష్మి!

'లక్ష్మీ! నన్ను క్షమిస్తావుకదూ! నిన్నెన్నో బాధలకు గురిచేసాను!—దానికి శిక్ష అనుభవిస్తున్నానులే! ...'అంటూ అదేపనిగా కళ్ళవెంట నీరు గార్చాడు!

'మాట్లాడకు నాన్నా! గాయాలు బాధపెడతాయి!' అంది కమల, అతని కన్నీరు తన చేతుల్తో తుడుస్తూ!

'అమ్మా! కమలా! అమాయిక స్త్రీ హృదయాన్ని క్షోభపెట్టి, అక్రమాలకు పాల్పడినవారిగతి చివరికింతేలే! ...కాని!...ఒక్కటే నా కానందం!...అది!...నా ఆఖరి ఘడియలలో మిమ్మలిద్దరినీ చూచాను! యిక సంతృప్తిగా కళ్ళు మూస్తా!...' అంటూ ఒక నిట్టూర్పు విడుస్తూ, రెండు కళ్లూ మూశాడు!...అంతే!...అతని కన్నులు తిరిగి తెరుచుకోలేదు!—అతని ప్రాణవాయువు అనంతవాయువులో లీనమైపోయింది!

'స్వామీ!...'

'నాన్నా!...'

అంటూ, ఆ యిద్దరూ, ఆ నిర్జీవమైన దేహాన్ని అంటుకుపోయారు!

హాస్పిటల్ గడియారం అయిదు కొట్టింది!—

*